తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్

శనివారం 15 నవంబర్ 2025

పేజీలు : 10

Follow :




# ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకే

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు
- కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు






**మహబూబ్ నగర్ టౌన్ నవంబర్14 (జనం సాక్షి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలు స్పష్టంగా ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకే కొనసాగుతున్నట్లు వెల్లడించాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 వేల భారీ మెజారిటీతో ఘన విజయాన్ని సాధించడంతో పార్టీ కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయం నుండి న్యూటన్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని విజయోత్సవాలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, "జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విజయం మా పార్టీపై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి ప్రతీక అని, ఈ విజయంతో మాపైన బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్‌ను ప్రజలకు అవసరమైన సౌకర్యాలతో, మెరుగైన అవకాశాలతో కూడిన మహానగరంగా తీర్చిదిద్దే కార్యక్రమాలకు ముఖ్యమంత్రి పథక రచన చేస్తున్నారని ఆయన తెలిపారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ "బిఆర్ఎస్ ఎంత కుట్రలు చేసినా, ఎంత ప్రచారం చేసినా ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకే అని, జూబ్లీహిల్స్ ఫలితం ఈ వాస్తవాన్ని మరోసారి రుజువు చేసింది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్,వినోద్ కుమార్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, , డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, నాయకులు సాయిబాబా, ఐఎన్టీయుసి రాములు యాదవ్, ప్రవీణ్ కుమార్, టంకర కృష్ణయ్య యాదవ్, అవేజ్, సంజీవరెడ్డి, ఫయాజ్, అజ్మత్ అలి, అర్షద్, కిషన్ నాయక్, పీర్ మహ్మద్ సాదిక్, లీడర్ రఘు, అక్బర్, తదితరులు పాల్గొన్నారు. మిగతా 2లో..

# భావితరాలకు మార్గదర్శకులు బాలలు



**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 14(జనం సాక్షి):** నేటి పిల్లలే రేపటి పౌరులు అని విద్యార్థులు చదువు తో పాటు ఆటల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ సీక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిమళపురంలో బాలల దినోత్సవం సందర్భంగా ఉదయం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారత ప్రథమ ప్రధానమంత్రి జన్మదినాన్ని పురస్కరించు కుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "నేటి పిల్లలే రేపటి పౌరులు అని, ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటలలో కూడా ముందుండాలని సూచిం చారు. చదువు ద్వారా ఏదైనా సాధించడం సాధ్యమని, చదువు చాలా ముఖ్యమని విద్యార్థులకు సూచించారు. బాలల దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాలలో యంగ్ ఆర్టార్స్ క్లబ్ మిడ్-ఇయర్ షోకేస్‌ను కూడా నిర్వహించారు. విద్యార్థులు పిక్చర్ టాక్ షో టెల్ రోల్ ప్లే కార్యకలా పాల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించగా,కలెక్టర్ ఈ ప్రదర్శనలను సందర్శించి విద్యార్థులను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద రాజులు, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయు లు,అలోకిత్ ఫౌండేషన్ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. మిగతా 5లో..

# జనం సాక్షి సర్వే మరోసారి నిజమైంది




**వీపనగండ్ల, నవంబర్ 15 (జనం సాక్షి)** ఈనెల 11వ తేదీన ఎన్నికల సంఘం నిర్వహించిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు తధ్యమని జనం సాక్షి నిర్వహించిన సర్వేలు మరోసారి నిజమై నిరూపించుకుంది. నవంబర్ 14వ తేదీన ఎన్నికల సంఘం వెలువరించిన ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించారు.గత అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఎన్నికల సర్వేలో నిక్కచ్చిగా నిష్పత్తి ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఫలితాలకు ముందే చెప్పిన ఘనత జనం సాక్షి పత్రికది అని జనం అనుకుంటున్నారు.జనం సాక్షి దినపత్రిక యాజమాన్యం,పత్రికా విలేకరులు గల్లి గల్లి లో తిరుగుతూ ప్రజలలో మమేకమై ప్రజల యొక్క నిర్ణయాన్ని నిక్కచ్చిగా వెల్లవరించిన ఘనత జనం సాక్షి దినపత్రిక అని అంటున్నారు.



# మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు**

**చిన్న శంకరం పేట నవంబర్ 14(జనం సాక్షి)** మండలంలోని గజ గట్లపల్లి లో శుక్రవారం ఉచిత చేప పిల్లల పంపిణీ చేశారు. మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం మిగతా 4లో..



7లో..

# ఇది షాపింగ్ మాలా ? లేక పాఠశాలనా ?

**కనీస వసతులు ఉండేటట్లు చూడాలని ప్రభుత్వానికి సూచన**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

# ప్రజలకు బ్రహ్మాస్త్రం స.హ. చట్టం

- సమాచార హక్కు చట్టం పై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలి
- రాష్ట్ర సమాచార కమిషనర్లు




**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 14(జనం సాక్షి):** ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసాన్ని కల్పించి, పారదర్శక పాలన అందించేలా, జవాబుదారీ తనాన్ని పెంచేలా చేయడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని స్టేట్ చీఫ్ సమాచార కమిషనర్ జీ. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ లోని సమా వేశ మందిరంలో సమాచార హక్కు చట్టం-2005పై పిఐఓలు, ఏపీఐఓ లకు నిర్వహించి న అవగాహన సదస్సుకు రాష్ట్ర సమాచార కమిషనర్లు చంద్రశేఖర్ రెడ్డి, పీవీ శ్రీనివా సరావు, మోసినా ఫర్విన్ హాజరయ్యారు. మిగతా6లో

# ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకే



**పేటలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు**

**నారాయణపేట నవంబర్ 14 (జనం సాక్షి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సుమారు 25 వేల మెజారిటీతో ఘన విజయం సాధించడంతో శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని నర్సిరెడ్డి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి.సలీంలు మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను చూసి జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిం చార న్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు లోపయా కరిగా ఒక్కటై, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో అబద్దాలు ప్రచారం చేసిన ప్రజలు బి.ఆర్.ఎస్ పార్టీని చిత్తుగా ఓడిం చారన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సొంత పార్లమెంట్ నియోజక వర్గంలో బీజేపీ అభ్యర్థి డిపాజిట్ కోల్పోవడం సిగ్గుచేటన్నారు. ఏక పక్షంగా సాగిన ఈ ఉప ఎన్నికల్లో భారీ మెజా ర్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపిం చిన జూబ్లీహిల్స్ ప్రజలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్ ఘన విజయంతో బిఆర్ఎస్‌కి ఇక తెలంగాణలో భవిష్యత్తుల లేదని, తెలంగాణ ప్రజలందరు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని మరోసారి స్పష్టమైందన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ మార్కెట్ చైర్మన్లు సుధాకర్, సరాఫ్ నాగరాజు, ఆర్టివో బోర్డ్ సభ్యుడు పోషల్ వినోద్, మార్కెట్ డైరెక్టర్ బోయ.శరణప్ప,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోట్లమధు సూదన్ రెడ్డి, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు మహిమూద్ ఖురేషి, మైనార్టీ సెల్ పట్టణ యూత్ అధ్యక్షులు రహమాన్ చాంద్, యూసూఫ్ తాజ్, మాజీ కౌన్సిలర్ అమీరుద్దీ న్,సతీష్గౌడ్,మారుతీ,బోయ రమేష్, మాజీ ఎంపిటిసి పేరపల్ల శంకర్,కొంకల్ శ్రీనివాస్ రెడ్డి, సత్య రెడ్డి, మాజీద్ పాషా,రవి కుమార్ గౌడ్, అభిలాష్, సిద్ధన్ లక్ష్మణ్,గొల్లలక్ష్మణ్,మారెప్ప,బాపన్ పల్లి అంజప్ప, ఎరుకలి వెంకటయ్య, రవికిరణ్, శ్రీకాంత్, సూర్యకాంత్, ఎల్లప్ప,తదితరులు పాల్గొన్నారు.

**ఖిల్లాలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు**



**ఖిల్లా ఘనపురం నవంబర్, 14,( జనం సాక్షి) :** మండల కేంద్రం లోని స్థానిక బస్టాండ్ ఆవరణలో నవీన్ యాదవ్ గెలుపు పట్ల సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగారం ప్రకాష్ జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యామ్ సుందర్, గంజాయి రమేష్,దిశా కమిటీ జిల్లా సభ్యులు రవి నాయక్, కృష్ణయ్య,మునుగాలా బాబు, దేవుజా నాయక్, మాజీ ఎం. పి. టి.సి. విజయ లక్ష్మి, మాజీ సర్పంచ్ సతీష్,బాలరాజు,అజీమ్, గౌస్ పాల్గొన్నారు.

**గద్వాలలో విజయోత్సవ సంబరాలు**

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 14 (జనం సాక్షి)**

కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ సైన్యం అధ్వర్యంలో గద్వాల పట్టణంలోని వైఎస్ఆర్ చౌరస్తా నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి ఘనంగా సంబరాలు



నిర్వహించారు. గద్వాల తాలుకా, పట్టణ,మండల, కాంగ్రెస్ పార్టీ సరిత సైన్యం నాయకులు అధిక సంఖ్య లో పాల్గొని నవీన్ యాదవ్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు.

**కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు**



**బెజ్జంకి,నవంబర్ 14,(జనం సాక్షి):** మండల కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ కూడలి వద్ద కాంగ్రెస్ శ్రేణులు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మంచి మెజారిటీతో గెలుపొందడంతో మండల కాంగ్రెస్ శ్రేణులు జై కాంగ్రెస్,జై జై కాంగ్రెస్ అనే విజయోత్సవ ధ్వనాలతో టపాసులు కాల్చి,స్వీట్లు తినిపించుకుంటూ విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.

**సీపీఐ మద్దతుతో కాంగ్రెస్ ఘన విజయం**

**- సీపీఐ, కాంగ్రెస్ నేతలు అశోక్, చంద్రయ్య**



**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 14 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సీపీఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల చేర్యాల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, కాంగ్రెస్ సీనియర్ నేత, కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్యలు మాట్లాడారు.

సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి చింతల మల్లేశం, ఆరే సాయిలు, కొలిపాక వెంకటయ్య, సిపిఐ మండల నాయకులు నంగి కనకయ్య, సుంకోజు రజిత, గూడెపు సుదర్శన్, ఎగుర్ల ఎల్లయ్య, శ్రీరామ్ మహేష్, ఎండి. జహులామద్దీన్, నవీన్, రమేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు**

**చిన్నంబావి నవంబర్ 14 జనం సాక్షి**

చిన్నంబావి మండల కేంద్రంలో రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్, బీచుపల్లి యాదవ్, జ్యోతి గౌడ్, రాజు నాయుడు, ఉమేష్ నాయుడు, మందడి కృష్ణ, వడ్డేమాన్ బిచ్చన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జగదీష్, విభీషణ్, రాజేష్, నరేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





36

**పుల్లూరులో గెలుపు సంబరాలు**

**మానవపాడు, నవంబర్ 14 (జనం సాక్షి)**

ఉండవెల్లి మండలం, పుల్లూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు బాణా సంచారం పేల్చి సంతోషం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి కి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గిఫ్ట్ అందజేసిన తెలంగాణ ప్రజానీకం అన్నారు. విజయంతో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ అసెంబ్లీలోకి అడిగి పెట్టడం చాలా అభినందనీయమని పుల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బేక్కెసుల శ్రీకాంత్ శుక్రవారం అన్నారు. ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో అలంపూర్ నియోజకవర్గంలో అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని శ్రీకాంత్ అన్నారు. పుల్లూరు గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోయ వెంకటేష్, యమ్. రామాంజనేయులు, ఎం, ఎం. మహేష్, చాంద్ బాషా,బోయ శివ, బోయ రంగ, అయ్యస్వాములు, కన్న, మల్లికార్జున పాల్గొన్నారు.

**జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం**

**- గుడేబల్లూర్ సోమ సంతోష**

**కృష్ణ నవంబర్ 14 (జనం సాక్షి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సుమారు 25 వేల మెజారిటీతో ఘన విజయం సాధిం చడంతో కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామం పరిధిలోని టైరోడ్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోమటి సోమ సంతోష బాణాసంచా కాల్చి,మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల యువజన అధ్యక్షుడు షేక్ సర్వరాజు మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, హర్షం వ్యక్తం చేశారు.

**ప్రభుత్వ పథకాలే గెలిపించాయి**

**- నవీన్ యాదవ్ గెలుపై హర్షం**

**- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు**

**సదాశివపేట నవంబర్ 14(జనం సాక్షి)**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కార్మిక ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాలను సునాయసంగా సాధించవచ్చని అన్నారు. ఈ సమావేశంలో తాలెల్మ రాము, ఆనంద్, రాగం అనిల్, పిట్టల రమేష్, తిర్మల్, మల్లేష్, హన్మంతు, అఖిల్, సోమ శంకర్, బండి రాజు, బంటు రవి, రాములు, విష్ణు, నర్సింలు, షకీల్, అంజి గౌడ్, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.





**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో కాంగ్రెస్ సంబరాలు**

**అమీన్పూర్, నవంబర్ 14 (జనం సాక్షి)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో ఆ పార్టీ శ్రేణులు అమీన్పూర్ లో సంబరాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీరంగూడ శివాలయం చౌరస్తాలో పటాసులు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. సమిష్టిగా పనిచేసే నవీన్ యాదవ్ గెలుపుకు కృషి చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్, నాయకులు రమేష్, మన్నె రవీందర్, శ్రీనివాస్ యాదవ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



**కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు**

**రాయికోడు,నవంబర్ 14 (జనం సాక్షి)**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రమైన రాయికోడులో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నరసింహులు ఆధ్వర్యంలో టపాకాయలు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్ మాజీ వైస్ చైర్మన్ మహంకాళి సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్ నాయకులు ఎం శివకుమార్ భీమన్న డాక్టర్ వెంకటేశం చాలికి రాజ్ కుమార్ ఒగ్గు శ్రీనివాస్ వసంతరావు పాటిల్ పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**చేర్యాలలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు**

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 14:** జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలవడం పట్ల చేర్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు దాసరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. చేర్యాల డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ జక్కుల తిరుపతి యాదవ్, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ఆడేపు చంద్రయ్య, మార్కెట్ డైరెక్టర్లు పాల లక్ష్మీనారాయణ,మాజీ కౌన్సిలర్లు ఆడేపు నరేందర్, పచ్చిమడ్ల సతీష్ గౌడ్, చెవిటి లింగం, అందే నాని బాబు, బందెల మహిపాల్ రెడ్డి, తాటికొండ సదానందం, అంబాల రాము గౌడ్, పోతుగంటి ప్రసాద్, చింతల మల్లేశం, పచ్చిమడ్ల వెంకటయ్య, తాడెం రమేష్, నీలం వినయ్,పోతు రాజు, ఎండీ నాజర్, ఎండీ ఖలీం పాషా, బుట్టి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బెదిరింపులు డబ్బు పంపిణీ

**బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ ఆరోపణ**



**వనపర్తి బ్యూరో నవంబర్ 14 జనంసాక్షి**
రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన జూబ్లీహిల్స్ బైపోల్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు అనైతికమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడానికి కారణం ఒక్కసారి కాంగ్రెస్ పార్టీలోని ఎమ్మెల్యేలు మంత్రులు ఆత్మ విమర్శ చేసుకోవాలని ఆయన సూచించారు. కేవలం విచ్చలవిడిగా మద్యమం డబ్బులు పంపిణీ చేసిన విషయం గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఒక్కొక్క ఓటుకు వేల రూపాయల డబ్బులు ఇచ్చిన సంగతి ఆ డబ్బులు తిరిగి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఓటర్లను బెదిరించిన సంగతి కూడా గుర్తు చేశారు. నాలుగు వేల నుంచి ఐదువేల రూపాయల ఓటుకు డబ్బులు పంచి గెలుపొందిన కాంగ్రెస్ సంకలు గుద్దుకోవడం విడ్డూరకరంగా ఉందని అన్నారు. మొదట కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసి వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో పోటీ చేయాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగపరంగా అమలు చేయాలని లేని పక్షంలో రాష్ట్రంలో బీసీలను చైతన్యం చేసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రను బీసీలను మోసం చేస్తున్న అనేక విషయాలను ప్రజల ముందు నిలదీస్తామని రవీందర్ హెచ్చరించారు.

## ప్రజల తీర్పును గౌరవిస్తాం

**- బిఆర్ఎస్ నాయకులు మ్యాకల్ భిమ్**



**కృష్ణ, నవంబర్ 14 (జనం సాక్షి):**
జూబ్లి హిల్స్ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ ఓటమి పట్ల కృష్ణా మండల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మ్యాకల్ భీమ్ స్పందించారు ఎన్నికలో గెలుపు ఓటములు సహజం అని ప్రజా తీర్పును అందరూ గౌరవించాల్సిం దేనని అన్నారు. రాబోయే స్టానిక జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎన్నికల్లో పుంజుకుం టం అన్నారు. అలాగే 2028లో జరిగే ఎన్నికలో మళ్ళీ బిఆర్ఎస్ అధికారం లోకి వస్తుందనీ ధీమా వ్యక్తం చేశారు. ఎప్పుడు ప్రజల మధ్యన ఉండి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ హామలు కోసం నిరంతరం పోరాడుతామ న్నారు. జూబ్లి హిల్స్ ఎన్నికలో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

## 16న వనపర్తి జిల్లా బాలబాలికల జూనియర్స్ సీనియర్స్ కబడ్డీ జట్ల ఎంపిక

**- జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి ఎం కురుమయ్య**

**వీపనగండ్ల, నవంబర్ 15( జనం సాక్షి)**



వనపర్తి జిల్లా కేంద్రంలో ఈనెల 16వ తేదీన జూనియర్స్ సీనియర్స్ విభాగంలో కబడ్డీ పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేస్తున్నామని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి వెంకట్ రెడ్డి, ఎం కుర్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడూతూ కబడ్డీ ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు జూనియర్స్ బాలురు 18-01 -2006 బాలికలు 29 - 12- 2005 పుట్టి ఉండాలని అన్నారు. బాలుర శరీర బరువులు 75 కేజీలు, బాలికలు 65 కేజీల లోపు ఉండాలని అన్నారు.సీనియర్ బాలికలు 70 కేజీలు, బాలురు 85 కేజీల లోపు ఉండాలని తెలిపారు. ఈ ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం ఎనిమిది గంటలకు సూర్యచంద్ర ప్యాలెస్ హై స్కూల్ వనపర్తి నందు హాజరు కావాలని అన్నారు. క్రీడాకారులు తమ వెంట జూనియర్స్ ఆధార్ కార్డ్, పదవ తరగతి మార్క్స్ మెమో, బోనఫైడ్ తో హాజరు కావాలనీ తెలిపారు. ఈ ఎంపికలు ఎంపికైనటువంటి క్రీడాకారులు జూనియర్ బాలుర విభాగంలో మహబూబ్నగర్ లో డిసెంబర్ 5,6,7 తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.బాలికలు నాగార్జునసాగర్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలోడిసెంబర్ 2,3,4 తేదీలలో పాల్గొనాలని అన్నారు.సీనియర్ విభాగంలో బాలురు బాలికలు డిసెంబర్ 11,12, 13,14 తేదీలలో రాష్ట్రస్థాయి పోటీలు కరీంనగర్ జిల్లాలో నిర్వహించే పోటీలలో పాల్గొనాలని అన్నారు.క్రీడాకారులకు ఏమైనా సందేహాలు ఉంటే 7013050502, 8500165900 ఈ చరవాణి సంఖ్యలకు సంప్రదించాలని తెలిపారు.

# ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు



**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్**

**మాగనూర్ నవంబర్ 14 (జనం సాక్షి)**
ఇల్లు లేని ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ అన్నారు.

శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలంలోని వడ్వాట్, అమ్మపల్లి గ్రామాలకు సంబంధించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన 48 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ప్రతి పేద కు సొంతింటి కల నెరవేర్చడం జరుగుతుందన్నారు. లబ్దిదారులు వెంటనే ఇళ్లు నిర్మించు కావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ ,సింగల్ విండో ప్రెసిడెంట్ వెంకటరెడ్డి,అడవి సత్యారం. శివరాంరెడ్డి వడ్వట్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి రవి, హౌసింగ్ ఏఈ ఆంజనేయులు, పిఏసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి,మాజీ సర్పంచ్ రవీందర్ ,నాయకులు శివరాం రెడ్డి, రాఘవరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి ,నాగరాజు, జానప్ప పాల్గొన్నారు.

## శివ స్వాములకు సౌకర్యాలు కల్పించాలి

**- శ్రీశైలం ట్రస్టు బోర్డుచైర్మన్‌ను కలిసిన అయ్యప్ప**

**నారాయణపేట నవంబర్ 14 (జనం సాక్షి):**



శ్రీశైలంలో శివరాత్రి సందర్భం గా వచ్చే శివస్వాములకు అన్ని సౌకర్యాలు కల్పించాలని మరికల్‌కు చెందిన న్యాయవాది అయ్యప్ప ట్రస్ట్ సభ్యులకు విన్నవించారు. శుక్రవారం శ్రీశైలంలో శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ రమేష్ నాయుడు, బోర్డ్ మెంబర్ కట్ట సుధాకర్ లను కలిసి కోరారు. వచ్చే రెండు నెలల్లో శివ స్వాములు ఎదుర్కొంటున్న సమస్యల గురించి విన్నవించారు.ఈ సందర్భంగా శివ స్వాములు శివరాత్రి సమయంలో కాలి నడకన ఇరుముడి కట్టుకొని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి లక్షలాదిమంది శివ భక్తులు వస్తున్నారని తెలిపారు. వాళ్లు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆ ఇబ్బందులు తొలగించాలంటే శివ గురు స్వాములతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని అన్నారు. శివ స్వాములు ఏ ఇబ్బంది లేకుండా దర్శనాల య్యేటట్టు అవకాశం కల్పిం చాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రమేష్ నాయుడు. బోర్డు నెంబరు కట్ట సుధాకర్ మాట్లాడుతు కచ్చితంగా డిసెంబర్ నెలలో శివ గురు స్వాముల సమావే శం ఏర్పాటు చేస్తామని అందులో వచ్చిన సూచనల కనుగొనంగా దేవస్థానం బోర్డు శివ స్వాములకు ఏ ఇబ్బంది లేకుండా దర్శన ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# రోడ్లకు ఇరువైపులచెట్ల కొమ్మలు తొలగించాలి

**- సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ రంగన్న**

**మల్దకల్ నవంబర్ 14 (జనంసాక్షి)**
మండలంలో వచ్చేనెల జరిగే మల్దకల్ జాతరకుపెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి మొక్కుబడులు చెల్లించుకోవడానికి తెలుగు రాష్ట్రాలలో నలు మూలల ప్రాంతాల నుంచిమల్దకల్ కు భక్తులు,ప్రజలు తరలివస్తారని, ప్రజలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు ప్రమాదాలు జర గకుండా ముందస్తుగా రోడ్డుకి ఇరువైపున ఉన్న చెట్ల కొమ్మలను,ముళ్ల కొమ్మలను తొలగించి రోడ్ల పొడవున అక్కడక్కడ గుంతలు పూడ్చిప్రమాదాలు జరగడానికి చూడాలని, గుంతలకు మట్టిని నింపి మల్దకల్ కు వచ్చి పోయే కొత్త ప్రాంతాల వారికి ప్రయాణికులకు ఎలాంటి ప్రాణ నష్టంరోడ్డు ప్రమా దాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలుగట్టి చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ సూపరిడెంట్ పెద్ద నరసన్న కువినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ మండల కార్యదర్శి కామ్రేడ్ రంగన్న ఎల్కూర్, మహే శ్వర, రాకేష్,ఎల్కూర్,తాటికుంట భాస్కర్,పవన్, పరశురాముడు,గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపకారవేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా అధికారి ఆకారపు జగదీష్**

**సంగారెడ్డి, నవంబర్ 14 (జనం సాక్షి)**
బిసి ఉపకారవేతనాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఆకారపు జగదీష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని జెడ్పీహెచ్ఎస్, ఎయిడెడ్, మున్సిపల్ పాఠశాలల్లో 9,10వ తగతులు చదువుచున్న బీసి, ఈబిసి విద్యార్ధులు అర్హులని, 2025-26 విద్యాసంవత్సరానికి ప్రతి విద్యార్ధికి రూ. 4 వేల చొప్పున ప్రీ మేట్రిక్ స్కాలర్ షిప్ మంజూరు చేయబడుతుందని ఆయన తేలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతం వారు రూ. 1.50 లక్షలు, రూ. 2 లక్షలలోపు ఆదాయం ఉండాలన్నారు.

అర్హత, ఆసక్తి గల విద్యార్దులు ఈనెల 25 లోపు వెబ్ సైట్ లో ఆదార్ కార్డు, కుల, ఆదాయం పాస్ పోర్ట్ సైజ్ పోటీ, బ్యాంకు పాస్ బుక్ కాపీ, స్టడీ సర్టిఫికేట్ జతచేసి ఆన్ ద్వారా దరఖాస్తు చేయాలన్నారు. హార్డ్ కాపీలు, ధృవీకరణ పత్రాలను జతపరచి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాల యములో అందజేయాలని సూచించినారు.

**ఉపకార వేతనాలకు దరఖాస్తులు**

**నారాయణపేట నవంబర్ 14(జనం సాక్షి):**
ప్రభుత్వ పాఠశాలలో 9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులు 2025-26 సంవత్సరానికి బిసి,ఈ బిసి విద్యార్థులు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలని నారాయణపేట జిల్లా బిసి సంక్షేమ అధికారి అబ్దుల్ ఖలీల్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు 4వేల రూపాయలు ఉపకార వేతనం చెల్లిస్తున్నదాన్నారు. విద్యార్థులు ఆదాయ ద్రవ పత్రం, స్టడీ సర్టిఫికెట్,70 శాతం హాజరు ధృవీ కరణ, తల్లి,లేదా తండ్రి బ్యాంక్ అకౌంట్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో ఆన్ లైన్ దరఖాస్తు www telangana epass.cgg.gov.in ద్వారా చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసిన పత్రాలను జిల్లా బిసి సంక్షేమ శాఖ కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు.



## గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతం చేయండి

**- గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య**

**సంగారెడ్డి, నవంబర్ 14( జనం సాక్షి)**
సంగారెడ్డి లో నిర్వహిస్తున్న 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య పేర్కొన్నారు. శు క్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ, అధ్యక్షులు, కార్యదర్శి అధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా పండిత్ జవహార్ లాల్ నేహ్రు, డా''యస్.ఆర్. రంగనాథన్, సరస్వతి దేవి చిత్రపటాలకు పూలమాల వేసి వారోత్సవాలను ప్రారంభంచారు. ఈ సందర్భంగా చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ... సంగారెడ్డిలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమైనట్లు తెలిపారు. పాఠకులు వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రచయిత రాజశేఖర్ రెడ్డి రచించిన " పర్సనాలిటి డెవలప్మెంట్ " పుస్తకము గ్రంథాలయానికి బహూకరించడం జరిగింది. బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నరేద్ర హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రశాంత్, శోభారాణి, వరలక్ష్మీ, సావిత్రి, కృష్ణమూర్తి, నాగరాజు, తదితరులు పాల్గోన్నారు.

## రీడింగ్ కార్నర్‌ను ఏర్పాటు చేసుకోవాలి



**మల్దకల్ నవంబర్ 14 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జి.సురేష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లలకు ఇంటి దగ్గర చదువుకోవడానికి వీలుగా ప్రత్యేక వసతులు కల్పించాలని,విద్యార్థులు ఒక రీడింగ్ కార్నర్ ను ఏర్పాటు చేసుకొని రాబోయే పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. తల్లిదండ్రులు విద్యార్థుల ను సరియైన సమయానికి,ప్రతి రోజు క్రమం తప్పకుండ హాజరు అయ్యేలా చూడాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్యరీత్యా పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యార్థుల ప్రగతి,వారి ప్రదర్శనల పైన తల్లిదండ్రులతోచర్చించారు.ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## తూప్రాన్‌లో డయాబెటిస్ స్క్రీనింగ్ శిబిరం

**తూప్రాన్, నవంబర్, 14.( జనం సాక్షి):**
ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం పురస్కరించుకొని తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం తూప్రాన్‌లోని సుష్మా హాస్పిటల్ ఆవరణలో లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ నాయకత్వంలో లయన్స్ క్లబ్ నిర్వహణలో డయాబెటిస్ స్క్రీనింగ్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ మాట్లాడుతూ మధుమేహాన్ని నియంత్రించుకోవడానికి వైద్యుల సూచనలు అనుసరించడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, సమతుల ఆహారాన్ని తీసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ శిబిరంలో సుష్మా హాస్పిటల్ వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.




# దేశభక్తిని పెంపొందించేందుకు యూనిటీ మార్చ్

**నేడు నాగర్ కర్నూల్‌లో యూనిటీ మార్చ్**
**మేరా యువ భారత్ కోఆర్డినేటర్ కోట నాయక్**




**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, నవంబర్ 14 (జనంసాక్షి):** నాడు భారతదేశంలోని 500 కు పైగా ఉన్న సంస్థానాలను భారత్లో విలీనం చేసి భారత ఐక్యతను చాటిచెప్పిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్పూర్తితో దేశవ్యాప్తంగా యూనిటీ మార్చ్ కార్యక్రమాన్ని చేపట్టిందని, అందులో భాగంగానే శనివారం నాగర్ కర్నూల్ పట్టణంలో యూనిటీ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మేరా యువ భారత్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కోట నాయక్ తెలిపారు.

శుక్రవారం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కన్వీనర్ నాగేంద్రం గౌడ్, కోకన్వీనర్లు విజేందర్ రెడ్డి నరసింహ తదితరులతో కలిసి కోట నాయక్ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశానికి తొలి హోంమంత్రిగా ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశ భూభాగాలను ఏకం చేశారని, మనమంతా వారి కలలను ఏకం చేయాలని ఆయన దేశాన్ని భౌగోళికంగా ఏకం చేస్తే మనం హృదయాలను మనసులను ఏకం చేయాలని ఏకైక లక్ష్యంతో భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలలో యూనిటీ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రధాన సంకల్పమైన భారతదేశం ఒకటే విడదీయరానిదని ఎప్పటికీ విడదీయ రానిదనే అంచెంచల నమ్మకంతో ఉన్న ఉక్కుమనిషి లక్ష్యసాధన కోసం నేటి యువత ముందుకు సాగాలని ఏకైక లక్ష్యంతో ఆయన 150 వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన ఆశయాన్ని నేటి తరానికి తెలియజేసేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ అక్టోబర్ 6న కేంద్ర యువజన క్రీడా వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని దేశంలోని అన్ని జిల్లాలలో మేరా యువభారత్ కేంద్రాల ద్వారా నిర్వహిస్తున్నారని తెలిపారు.అందులో భాగంగానే ఈనెల 15న శు క్రవారం నాగర్ కర్నూల్ పట్టణంలో ఉదయం 9 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో యువత పరుగు ప్రారంభమై కొల్లాపూర్ చౌరస్తా వరకు కొనసాగుతుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ తో పాటు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రారంభమైన యూనిటీ మార్చ్ కార్యక్రమం ద్వారా జిల్లా స్థాయిలో ప్రతి ప్రాంతం నుండి ఐదుగురు చొప్పున రోడ్డు మార్గంలో నవంబర్ 25 నాటికి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మించిన కరమ్ సద్ కు చేరుకొని అక్కడి నుండి నాలుగు బృందాలుగా ఏర్పడి ఢిల్లీ జైపూర్ నాగపూర్ ముంబై గుండా వెళ్తాయని తెలిపారు.

ఈ నాలుగు ప్రాంతాల నుండి బయలుదేరిన బృందాలు సర్దార్ పటేల్ జన్మస్థలమైన కరమ్సద్ కు రాజ్యాంగ దినోత్సవం అయిన నవంబర్ 26న చేరుకొని అక్కడి నుండి ఐక్యత విగ్రహం వరకు 152 కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా యువత పరుగులో పాల్గొన్న యువకులు ఆత్మనిర్భర్ భారత్ అనే ప్రతిజ్ఞను చేస్తారని తెలిపారు.నాటి తరం కలను ఆత్మ నిర్భర్ మరియు విక్షిత్ భారత్ గా మార్చడం మన ధర్మం మన బాధ్యత అనే నినాదంతో కొనసాగుతుందని తెలిపారు. శుక్రవారం నాగర్కర్నూల్ పట్టణంలో నిర్వహించే యూనిటీ మార్చిలో జిల్లాలోని యువకులు, విద్యార్థులు మేధావులు పెద్ద సంఖ్యలో రాజకీయాలకు, సంఘాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రజా సమస్యలను వెలిగెత్తేది ప్రజానాట్యమండలి

**- మహబూబ్ సాని**

**వీపనగండ్ల, నవంబర్ 15 (జనం సాక్షి )**
వీపనగండ్ల మండల పరిధిలోని గోపల్ దిన్నె గ్రామంలో ప్రజానాట్యమండలి జనరల్ బాడి సమావేశం ఏర్పాటు చేసి డప్పు, పాట సభ్యత్వంతోపాటు ప్రజానాట్యమండలి విశిష్టత గురించి సభ్యులకు వివరిస్తు ఆ గ్రామంలో డప్పు శిక్షణ ప్రారంభించిన ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి యం డి మహబూబ్ సాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజానాట్యమండలి నిత్యం ప్రజల పక్షాన నిలబడి ప్రజల కోసం గొంతెత్తి పాడుతూ, ఆడుతూ తన ఆట,పాటలతో ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తూ వారి హక్కులను తెలియపరిచుటలో భాగంగా ప్రజానాట్యమండలి పనిచేస్తుందని ఆయన అన్నారు అంతేకాకుండా దేశమును ప్రేమించుమన్నా మంచి యన్నది పెంచుమన్నా దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుజులోయ్అన్న గురజాడ అడుగుజాడల్లో ప్రజానాట్యమండలి పనిచేస్తు ముందుకుపోతుందని ఆయన కొనియాడారు వనపర్తి జిల్లాలో ప్రజానాట్యమండలి కళాకారులు గరికపాటి రాజారావు గారి ఆశయాన్ని భుజానెత్తుకొని, సప్తర్ హాష్మీ అమరత్వాన్ని పునికిపుచ్చుకొని వారి లక్ష్యసాధనకై ఈ జిల్లాలో ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో ప్రజాసాంస్కృతికోధ్యమాన్ని నిర్మించడంలో ప్రతి కళాకారుడు సైనికులా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు చంద్రయ్య,ఆటోరాముడు, రాముడు, గణేష్, గురుస్వామి,నీలేష్,శివ, రాంబాబు,బోరెల్లిసుధాకర్,బద్రి పాల్గొన్నారు.



# మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

చేపట్టినటువంటి 100% రాయితీతో చేపపిల్లల పంపిణీ చేస్తుందన్నారు. మత్స్య కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్రంలో మత్స్య సంపద పెంచాలని తద్వారా మత్స్య కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జలాశయాలలో నీరు సమృద్ధిగా ఉండడం వల్ల చేప పిల్లల పెంపకానికి అనువైన వాతావరణం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపలను దిగుమతి స్థాయి నుండి ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి ఎదగడం శుభపరిణామం పేర్కొన్నారు. చెరువును కాపాడుకోవాల్సిన బాధ్యత, చేప పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మత్స్యశాఖ అధ్యక్షులు గిర్కల యాదగిరి, వెంకటి గ్రామ మత్స్య శాఖ సభ్యులు గ్రామస్తులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# భావితరాలకు మార్గదర్శకులు బాలలు



**- విద్యార్థులకు చట్టాలపై అవగాహన తప్పనిసరి**
**- కేజీబీవీలో ఘనంగా బాలల దినోత్సవం**
**- న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సౌజన్య**

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 14 ( జనం సాక్షి)**

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరమని న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సౌజన్య పేర్కొన్నారు. శుక్రవారం కంది మండలం,కాశిపూర్ గ్రామంలోని కేజీబీవీ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమం భాగంగాలో కాశీపూర్ కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సౌజన్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. జువెనైల్ జస్టిస్ యాక్ట్ మరియు పోక్సో యాక్ట్ వంటి బాలల రక్షణ చట్టాల ప్రాముఖ్యతను వివరించారు. చైల్డ్ లేబర్ గురించి, సోషల్ మీడియా, సేఫ్ టచ్ అన్ సేఫ్ టచ్ గురించి, విద్యార్థులు తమ కెరీర్ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని విద్య పై దృష్టి పెట్టీ క్రమశిక్షణతో కష్టపడి విజయాన్ని సాధించాలని ప్రేరేపించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె. లలిత కుమారి మాట్లాడారు. కంది మెడికల్ ఆఫీసర్ సాయి శంకర్,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మీరా బాయి , డి సి పి యు రత్నం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ యాదగిరి, జెండర్ స్పెషలిస్ట్ విశాల, తదితరులు పాల్గొన్నారు.

**గీతా స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు**



**తూప్రాన్ నవంబర్ 14 (జనం సాక్షి):**

తూప్రాన్ గీతా స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు



ఘనంగా జరిగాయి. చిన్నారులతో నెహ్రూ వేషధారణ ,నృత్యాలు, పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి. ఉష బహుమతులను అందజేశారు. డైరెక్టర్లు రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్త, ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, ఇంచార్జి ప్రిన్సిపాల్ రాజేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**భావితరాలకు మార్గదర్శకులు బాలలు**

**నారాయణపేట నవంబర్ 14 (జనం సాక్షి):**

బావితరాలకు మార్గ దర్శకులు బాలలని పసితనం నుండే దేశ సంస్కృతి సాంప్రదాయం తోపాటు తల్లిదండ్రులను పెద్దలను గౌరవించడం నేర్చుకో వాలని లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు సరిత హరి నారాయణ్ బట్టడ్ ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు గీత విశ్వనాథ్ అన్నారు. బాల



కేంద్రంలో బాలలదినోత్సవ వేడుకలను సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అంతకు ముందు నెహ్రూ చిత్రపటానికి పులామాలలు వేసి నివాళ్ళు అర్పించారు. గీత మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో చిన్నారుల చేత కేక్ కటింగ్ చేసి పండ్లు పంపిణి చేశారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు నోట్ బుక్స్ పంపిణిచేశారు. చిన్నారులు నెహ్రూ పాటలను ఆలపించారు. లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్ విద్యాశాఖ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఉదయభాను సంగ నర్సింహులు జ్ఞానామృత వసంత్ కుమార్ బాలాజీ జూవెలర్స్ బబిత బట్టడ్ పాల్గొన్నారు.

**పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం**




**మక్తల్, నవంబర్ 14 (జనంసాక్షి)**

మక్తల్ పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాటాలను బోధించారు.పాఠశాల ఏజీఎం భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, మహబూబ్‌నగర్ జోన్ ఏజీఎం భాస్కర్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ రఘు బాబు, ప్రైమరీ కోఆర్డినేటర్ మృదుల, పాఠశాల డీన్ రఘు, ప్రైమరీ ఇన్చార్జ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**స్పోర్ట్స్ డ్రెస్సులు బహుకరణ**



**చారకొండ,నవంబర్14 (జనంసాక్షి)**

మండల పరిధిలోని జూపల్లి గ్రామంలోని జడ్.పి. హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసిన జూపల్లి గ్రామస్తుడు ఉపాధ్యాయుడు నాయిని నెహ్రూ ప్రసాద్, నాయిని పరంజ్యోతి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్సులను వారు బహుకరించారు. అనంతరం ఉపాధ్యాయులు నాయిని నెహ్రూ, పరంజ్యోతిలకు శాలువాతో సత్కరించారు. జడ్.పి.హెచ్. ఎస్ పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయుడు అమరేందర్,ఈటి వరలక్ష్మి, ఉపాధ్యాయులు నారాయణ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు**

**మల్దకల్ నవంబర్ 14 (జనంసాక్షి)**

బాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ అన్నారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోతల్లి దండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. తల్లి దండ్రులను విద్యార్థులు పుష్పాలను అందిస్తూ స్వాగతం పలికారు. విద్యార్థుల హాజరు,ఎస్ ఏ వన్ పరీక్షలలో విద్యార్థుల ప్రగతి,ఖాన్ అకాడమీ, విద్యార్థుల ప్రగతి పాఠశాలలో చేపడుతున్న వివిధ కార్యక్రమాల



గురించి దృశ్య శ్రవణ పరికరాల ద్వారా తల్లి దండ్రులకు వివరించారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి చేపడుతున్న పలు కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.బాలల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పలు అంశాలు బుర్రకథ, కోలాటాలు,పొడుపు కథలు, విచిత్ర వేషధారణ,కవితా రచన,లఘు నాటికలు, నృత్యాలు, చదరంగం ఆట, మెహందీ,బ్యూటీ షియన్ పోటీలు,ఏక పాత్రాభినయనం వంటి వాటిలో పాల్గొని విద్యార్థులను తల్లిదండ్రులు అభినందించి ఆశీర్వదించారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు 10000 రూపాయలతో బహుమతులను, మిఠాయిని మాజీ సర్పంచ్ విజయలక్ష్మి మురళీధర్ రెడ్డి అందించారు.

**శ్రీ రాఘవేంద్ర హైస్కూల్లో**




**రాజోలి, నవంబర్ 14 ( జనంసాక్షి) :**

శాంతినగర్‌లోని రాఘవేంద్ర హై స్కూల్లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ 'విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు మాత్రమే కాకుండా చదువులో కూడా ముందంజలో ఉండాలి. మనం ఉన్న స్థానం నుండి ఉన్నత స్థానానికి తీసుకెళ్లేది విద్య మాత్రమే" అని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ ఈ. వంశీనాథ్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సిహెచ్. స్వర్ణ, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఘనంగా బాలల దినోత్సవం**



**గట్టు, నవంబర్ 14 (జనం సాక్షి)**

గట్టు మండలం ఆలూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోగులాంబ గద్వాల జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి హాజరైనారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల విద్యార్థుల సమావేశం ముందు విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక మరియు యోగా కార్యక్రమాలను ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ పిల్లలు ఇంటిదగ్గర బయట ఆనందంగా గడపడం వల్ల చదువులో మరియు ఇతర విషయాల్లో ముందు వరుసలో ఉంటారని అన్నారు. గట్టు మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, గట్టు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వీ నల్లా రెడ్డి , ఆలూరు ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ నందు**
**బాలల దినోత్సవ సంబరాలు**

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 14 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్సీ స్కూల్లో బాలల దినోత్సవంను







ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మధులిక గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కరస్పాండెంట్ మధులిక గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా సంతోషంగా ఎదిగి దేశానికి ఉత్తమ పౌరులుగా మారడానికి అవసరమైన వాతావరణాన్ని కల్పించడం మనందరి బాధ్యత అని తెలియపరిచారు. పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ వీర శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రిన్సిపాల్ సుధీర్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ మహిమ శ్రీ, ఉపాధ్యాయులు ఆంజనేయులు,నాగరాజు,సురక్షిని, సుమయ, లావణ్య, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రియాంక, లాలు,నరేంద్ర, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**గద్వాలలో బాలల దినోత్సవం**



**గద్వాల నడిగడ్డ, నవంబర్ 14 (జనం సాక్షి)**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జోగులాంబ గద్వాల ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా అక్షర కాన్సెప్ట్ స్కూల్, గద్వాలలో అవగాహన సదస్సు నిర్వహించబడింది. లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ హాజరై బాలలతో సంభాషించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ బి.శ్రీనివాసులు, డి. లక్ష్మణ స్వామి, స్కూల్ ప్రిన్సిపాల్ రత్నం, విద్యార్థులు పాల్గొన్నారు.

**సెయింట్ పీటర్స్ పాఠశాలలో**

**సంగారెడ్డి టౌన్ నవంబర్ 14 (జనం సాక్షి)**

సంగారెడ్డి లోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలతో బాలల దినోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అంతోని రెడ్డి మధురస్మృతుల హరివిల్లు, మదిలో దాగిన అనుభూతుల సిరుజల్లు". మహాకవి అన్నట్లు "పాపం పుణ్యం ప్రపంచ మార్గం ఏమీ ఎరుగని పువ్వుల్లారా ఐదురేడుల పాపాలు.. ఆనందం, అమాయకత్వం, ఉత్సాహం మూర్తీ భవించిన వారు బాలలు, వారే భవితకు ఆశ కిరణాలు. అలాంటి పిల్లలకు చదువుతోపాటు ఆటలు, పాటలు అన్ని అంశాలపై చక్కని ప్రోత్సాహం అందిస్తూ సెయింట్ పీటర్స్ పాఠశాల చైర్మన్ శ్రీ ఆంథోనీ రెడ్డి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, కరస్పాండెంట్ , రవి కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



# ప్రజలకు బ్రహ్మాస్త్రం స.హ. చట్టం

జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్న సమాచార కమిషనర్లకు అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ సంచిత్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పూల మొక్కలను బహుకరించి స్వాగతం పలికారు. అనంతరం వారు పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా అవగాహన సదస్సులో సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ పేట జిల్లాలో చాలా తక్కువ పెండింగ్ కేసులు ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తే పూర్తిగా సమస్య తీరుతుందని తెలిపారు. పిఐఓ స్థాయిలో దరఖాస్తులను పరిష్కరిస్తే పై స్థాయికి వచ్చే అవకాశం ఉండదని, తద్వారా పెండింగ్ దరఖాస్తులు ఉండే అవకాశం కూడా ఉండదని చెప్పారు.

సమాచార హక్కు చట్టం కమిషనర్ -1 పివి శ్రీనివాసరావు మాట్లా డుతూ రాష్ట్రంలో పథకాలను సక్రమంగా అమలు చేసి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడంలో స.హ. చట్టం పాత్ర కీలకమని తెలిపారు.

సమాచార కమిషనర్ - 2 మొసినా ఫర్వీన్ మాట్లాడుతూ గత మూడున్నర ఏళ్లుగా రాష్ట్రంలో సమాచార కమిషన్ కు కమిషనర్ల నియామకం లేకపోవడంతో 18 వేల అప్పీళ్లు పెండింగ్ లో ఉన్నాయని, మే నెలలో కమిషనర్ల నియామకం జరిగిందని, అందుకే తాము జిల్లాల పర్యటన ద్వారా పెండింగ్ దరఖాస్తులను పరిష్కరిస్తూవస్తున్నామన్నారు. పీఐవోలు లేనిదే ఏం చేయలేమని చెప్పారు. ఆర్టీఐ దరఖాస్తులను ముందు క్షుణ్ణంగా చద వాలని, వాళ్ళు ఏం అడిగారు ? మీరు ఏం ఇస్తున్నారో రెండు కాలమ్స్ వేసుకుని సమాచారం ఇవ్వాలన్నారు. దరఖాస్తులకు సమాచారం ఇవ్వగలిగేలా ఉన్నప్పటికీ కొందరు ఇతరులకు బదిలీ చేస్తున్నారని, అలా అనవసరంగా బదిలీ చేయవద్దని సూ చించారు. 63కి ఎప్పుడు బదిలీ చేయాలో తెలుసుకోవాలన్నారు. దరఖాస్తు వచ్చిన 5 రోజుల్లో సమాచారం ఇవ్వాలని, లేదా అది ఎవరి శాఖ కు చెందిందో వారికి బదిలీ చేయాలని ఆమె సూచించారు. సెక్షన్ 11 ను ఫాలో చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్క అధికారి అవగాహన పెంచుకోవాలన్నారు. జిల్లాలో 104 కేసులు విచారణ కు ఇచ్చామని, అవి పరిష్కారం అయితే సమస్య తీరినట్లే అన్నారు. సమాచార హక్కు చట్టం జిల్లాలో సమర్థవంతంగా అమలు అయ్యేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. జిల్లాలో గత సంవత్సరం నుండిఆపరిష్కృతంగా ఉన్న ఆర్టీఐ అప్పీల్ కేసులను కలెక్టరేట్ లో కమిషన్ ప్రత్యేకంగా పరిష్కారానికి చర్యలు చేపట్టిందన్నారు. ఇది శుభ పరిణామం అన్నారు. జిల్లాలోని అందరూ పీఐవో అధికారులు యాక్ట్ నిబంధనల ప్రకారం సమాచార హక్కు చట్టం కింద అడిగిన సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అనంతరం కమిషనర్లను శాలువ, మెమొంటో లతో కలెక్టర్, అదనపు కలెక్టర్లు సత్కరిం చారు. సమావేశ అనంతరం పెండింగ్ లో ఉన్న ఆర్టీఐ దరఖాస్తులపై విచారణ నిర్వహిం చారు. సంబంధిత పీఐవో అధికారులు, దరఖాస్తుదారుల నుండి వివరాలు స్వీకరించి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్డీఓ రామచంద్రనాయక్, డీఎస్పీ మహేష్, డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్, ఫణి కుమార్, అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, పిఐఓ లు, అప్పీలెట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మఒడి వాహనాలను వినియోగించుకోవాలి



**నారాయణపేట నవంబర్ 14 (జనం సాక్షి):** జిల్లాలోని వివిధ మండలాలలో 102 అమ్మఒడి, 8 మక్తల్-2, మద్దూర్-1, నారాయణపేట -2,మరికల్-1, ధన్వాడ -1, కోస్గి -1)వాహనాలు ఎల్లప్పుడూ ప్రజలకు ఉంటాయని సూపర్వైజర్ రాఘవేంద్ర అన్నారు. వారు మాట్లాడుతూ గర్భిణీ గర్భం దాల్చిన అప్పటి నుంచి డెలివరీ అయ్యేం తవరకు, వారిని దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి రక్త పరీక్షల కోసం లేదా స్కానింగ్ ల కోసం, చిన్న పిల్లలకు వ్యాక్సిన్ కోసం, ప్రభుత్వ హాస్పిటల్ లో సిజరిన్లు అయిన తర్వాత వారి కుట్లు కూడా 102 నెంబర్ కి కాల్ చేస్తే వారే వచ్చి మీ ఇంటి దగ్గర నుంచి మిమ్మల్ని ఆ వాహనంలో జాగ్రత్త దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తారు అక్కడ అక్కడ డాక్టర్లు పరీక్షించిన తర్వాత, పరీక్షల నిమిత్తం మళ్లీ వారినే ఉచితంగా హాస్పిటల్ నుంచి వారి స్వగ్రామానికి ఉచితంగా తరలిస్తున్నారు. గర్భిణీ స్త్రీలకు 102 అమ్మఒడి వాహనాలు వారికి ఎంతగానోఉపయోగపడుతున్నాయి. ప్రజలు ప్రభుత్వానికి జీవీకే ఈఎంఆర్ఐ సంస్థ అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# మల్లి నాథ సూరి స్మారక విశ్వవిద్యాలయం ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తా

**కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు**

**మల్లి నాథ సూరి రాసిన బాష్యాల వల్లే మహాకవి కాళిదాసు ప్రపంచానికి తెలిసింది**

**ఘనపూర్ ఆనకట్ట ఎత్తు పెంపు పనులు వెంటనే చేపట్టాలి.**

**ఆనకట్ట ఎత్తు పెంపు వల్ల భూములు కోల్పోయి నిర్వాసితులకు న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలి**



**మెదక్, నవంబర్ 14 (జనం సాక్షి):**
మహాకవి కాళిదాసు రచనలను తన బాష్యాల ద్వారా వెలుగులోకి తీసుకువచ్చిన మహాకవి మల్లీద్వారా వెలుగులోకి తీసుకువచ్చిన మహాకవి మల్లి నాథ సూరి అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అన్నారు. జన జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ కవిత శుక్రవారం మెదక్ జిల్లాలో పర్యటించారు. జిల్లాలోని ఏకైక మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టు అయిన కొల్చారం మండలంలోని ఘణపురం ఆనకట్టను ఎమ్మెల్సీ కవిత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 195వ సంవత్సరంలో నిజాం నిర్మించిన ఘనపురం ఆనకట్ట ద్వారా నర్సాపూర్ మెదక్ నియోజక వర్గంలోని కొల్చారం మెదక్ పాపన్నపేట మండలాలకు చెందిన సుమారు 22,000 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఇసుక మేటలు, మట్టితో గణపురం ఆనకట్ట లో నీటి నిల్వ సామర్థ్యం సగానికి పైగా తగ్గడంతో గణపురం ఆనకట్ట ఎత్తు పెంపు కోసం గత ప్రభుత్వం రూ. 48 కోట్లు విడుదల చేసిందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఆనకట్ట ఎత్తు పెంపు వల్ల భూములు కోల్పోయే రైతులకు కొంతమందికి నష్టపరిహారం ప్రభుత్వం అందజేసింది అని కొంతమందికి రైతులకు నష్టపరిహారం అందిం చాల్సి ఉందని వెంటనే రైతులందరికీ న్యాయమైన నష్టపరిహారం అందజేసి ఆనకట్ట ఎత్తు పెంపు పనులు ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. కాళేశ్వరం ఫలాలు మెదక్ జిల్లాలకు అందలేదని గణపురం ఆనకట్ట ఎత్తు పెంపు వల్ల ఆయకట్టు సామర్థ్యం పెంచవచ్చు అని ఆ విధంగానైనా మెదక్ జిల్లాలో సాగునీటి వసతి సౌకర్యాలు పెంపొందించే వీలు కలుగుతుందని ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి సారించాలని కవి ఎమ్మెల్సీ కవిత అన్నారు గణపురం ఆనకట్ట ఎత్తు పెంపు వల్ల ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయం నీట మునికి అవకాశాలను కొంతవరకు తగ్గించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**గద్వాల రూరల్ నవంబర్ 14 జనంసాక్షి :** జిల్లా కేంద్రంలోని గ్రంథాలయ కార్యాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వలన చేసి,సరస్వతి,చాచా నెహ్రూ,ఎస్ ఆర్.రంగనాథన్ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా 60 మంది పాఠశాల,కళాశాల,విద్యార్థులకు చిత్రలేఖనం పోటీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మప్ప స్వామి చరిత్రను పాట రూపంలో చిత్రీకరించడం హర్షణీయం

**- ఆలయ చైర్మన్ ప్రహ్లాద రావు**



**మల్దకల్ నవంబర్ 14 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోనిశ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం (తిమ్మప్ప స్వామి) జాతర సందర్భంగా స్వామివారి పై పాట దేవాలయ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దేవాలయంలో తిమ్మప్ప స్వామి చరిత్రను పాట రూపంలో చిత్రీకరణ ప్రారంభించారు.ప్రతి సంవత్సరం తిమ్మప్ప స్వామి పై పాటలను రాయడం రాసిన వ్యక్తి మన మండల వాసి అయినందుకు నేను ఎంతో గర్వపడుతున్నానని, ఈ చిత్రీకరణ బృందానికి పాట రచయిత మద్దెలబండ గ్రామవాసిముత్యాల నరసింహులు,ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారిసత్య చంద్ర రెడ్డి,లక్ష్మణ్,హరిణ్ సిద్దయ్య,నరసింహ, సూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ కాలనీలో ఘనంగా బాలల దినోత్సవం

**మహబూబ్ నగర్ టౌన్ నవంబర్14 (జనం సాక్షి):**
జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీ లోని అంగన్ వాడి కేంద్రం-3లో శు క్రవారం జవహర్ లాల్ హ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ వసీమా సుల్తానా తదితరులు కేక్ కట్ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ కౌన్సిలర్ సీజే బెనహర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన విద్యతోపాటు వివిధ ఆటలను ఆడిపించడం జరుగుతుందన్నారు. దేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ జయంతి సందర్భంగా ప్రతి ఏడాది నవంబర్ 14వ తేదీన బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ వసీమా సుల్తానా, అంగన్ వాడి టీచర్లు కళారంజని,, సువర్ణ, లలిత, ప్రమీల, చంద్రకళ, వర్కర్లు పాల్గొన్నారు.



# డబుల్ ఇంజన్ సర్కార్‌కే బీహార్ ప్రజల పట్టం



## బిజెపి సంబరాలు

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 14 (జనం సాక్షి)**

బీహార్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి విజయం సాధించినందుకు శుక్రవారం గద్వాల పట్టణంలోని డికె.బంగ్లా దగ్గర జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామాంజ నేయులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా చేరాయ ని, అందుకే ఈ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అక్కల రమాదేవి, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు సమత మధు గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు చిత్తారి కిరణ్, నరసింహ శెట్టి, పాండు, గాంజసాయి, శంకర్,గంజిపేట తిమ్మన్న పాల్గొన్నారు.



**సంగారెడ్డి, నవంబర్ 14( జనం సాక్షి)**

బీహార్ ఎన్నికల్లో బీజేపీ కూటమి విజయఢంకా మోగించిన సందర్భంగా జహీరాబాద్ పట్టణంలో భవాని మందిర్ చౌరస్తా వద్ద బీజేపీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్ ఆధ్వర్యంలో బాణ సంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించింది అన్నారు. జహీరాబాద్ పట్టణ బిజెపి నాయకులు పాల్గొన్నారు.



**బిజెపి పార్టీ విజయోత్సవ సంబరాలు**

**చిన్న శంకరంపేట్ నవంబర్ 14(జనం సాక్షి)**

అఖండ విజయం సాధించిన సందర్భంగా ఈరోజు చిన్న శంకరంపేట బిజెపి మండల అధ్యక్షుడు పట్లూరి పోగుల రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విజయోత్సవ సంబరాలు జరుపబడ్డాయి. జిల్లా ఓబీసీ మోర్చ ఉపాధ్య క్షులు మూర్తి శంకర్ ,కార్యవర్గ సభ్యులు బాగా గౌని సురేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శిలు నైన బోయిన దశరథ్, మరియు రోడ్ల నరేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మేడి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఆకుల రాజు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు స్వామి, సీనియర్ నాయకులు వనం నర్సింలు, యాచం వెంకన్న, మేడి బాలకృష్ణ బిజెపి నాయకులు కుమ్మరి స్వామి, బిఖ్య నాయక్ మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

**డబుల్ ఇంజన్ సర్కార్‌కే బీహార్ ప్రజల పట్టం**

**పేటలో బిజెపి సంబరాలు**

**నారాయణపేట నవంబర్ 14(జనం సాక్షి):**

బీహార్ లో బీజేపీ ఎన్డీఏ కూటమి డబుల్ ఇంజన్ సర్కార్ కే ప్రజలు పట్టం కట్టారని బిజెపి నాయకులు అన్నారు.బీహార్ లో ఎన్డీఏ కూటమి క్లీన్ స్వీప్ చేసి మరోసారి అధికారం లోకి వచ్చిన సందర్భంగా శు క్రవారం నారాయణ పేట జిల్లా కేంద్రం లో బిజెపి శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించి స్వీట్లు పంచిపెట్టారు.రానున్న రోజుల్లో తెలంగాణ లోను డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రఘువీర్ యాదవ్ ,జి కే.నర్సింలు, రఘురా మైయా గౌడ్, సిద్ది వెంకట్ రాములు,మిర్చి వెంకటయ్య, సైదప్ప,నక్క సత్యనారాయణ, వడ్డే దత్తు, బిజె వై ఎం అధ్యక్షుడు మణి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇది షాపింగ్ మాలా ? లేక పాఠశాలనా ?



**కౌడిపల్లి నవంబర్ 14 ( జనంసాక్షి )**

జనం బాటలో భాగంగా శుక్రవారం తెలం గాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కౌడిపల్లి మండల కేంద్రంలోని గిరిజన బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలకు చేరుకొని విద్యార్థులతో మాట్లాడి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వారి యోగక్షేమాలను తెలుసుకొని కాసేపు ముచ్చటించారు.

భోజనం రోజు ఇలానే పెడుతున్నారా, మెనూ ప్రకారం పాటిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు భోజనం బాగుంటుందని బదులిచ్చారు. దీంతో కవిత అవును భోజనం నిజంగానే బాగుందనీ నిర్వాహకులను అభిన ందించారు. ఈరోజు చిల్డ్రెన్స్ డే కావడంతో విద్యార్థులకు చిల్డ్రెన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మీడియాతో జాగృతి అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ జనం బాట పర్యటలో భాగంగా కౌడిపల్లి నుండి వెళ్తుంటే అకస్మాత్తుగా షాపింగ్ మాల్ తరహా భవనంలో విద్యార్థులు ఉన్నారని ఇది షాపింగ్ మాలా లేక పాఠశాలనా అని వెళ్లి చూసేసరికి ఇది నిజంగా పాఠశాల అని పాఠశాల వాతావరణం లేని బిల్డింగ్ లో ఎలా కొనసాగిస్తారని ఆమె ప్రశ్నించారు. కనీసం అద్దె భవనానికైనా కనీస వసతులు లేక హైవే పక్కన ప్రమాదకరంగా పాఠశాల భవనం కొనసాగుతుందని వెంటనే ప్రభుత్వం స్పందించి సొంత భవనం మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కనీసం అద్దె భవనంలోనైనా పాఠశాల వాతావరణం కనీస వసతులు ఉండేటట్లు చూడాల ని ప్రభుత్వానికి సూచించారు. గత ప్రభుత్వం తప్పిదమే విద్యార్థుల పాలిట శాపంగా మారిందని కవిత అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఫణి కుమార్, సిబ్బంది, జాగృతి నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డయాబెటిక్ అవగాహనపై క్యాంపు నిర్వహణ

**మానవపాడు, నవంబర్ 14 (జనం సాక్షి)**



జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల పరిధిలోని.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ షుగర్ వ్యాధి దినం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డయాబెటిక్ పరీక్షలు చేయడం, గ్రామీణ ప్రాంతంలో వివిధ గ్రామాల్లో క్యాంపు నిర్వహించి షుగర్ వ్యాధికి గురి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వచ్చిన తర్వాత ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని వ్యాయమం, ఆహార నియమాలు తదితర అంశాల పైన ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ ప్రోగ్రాములను నిర్వహించడం జరిగినదని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, మరియు హాస్పటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బంగారు మైసమ్మకు ప్రత్యేక పూజలు



**జడ్చర్ల, నవంబర్ 14 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట (డాక్) ఐబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో శు క్రవారం పురస్కరించుకొని భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవతకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గోనెల నరేందర్ మహేశ్వరి దంపతులు, భక్తులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు ప్లేట్ల వితరణ



**మల్దకల్ నవంబర్ 14 (జనంసాక్షి)** బాలల దినోత్సవం సందర్భంగా పెద్దొడ్డి ప్రాథమిక పాఠశాలకు గద్వాల్ నియోజక వర్గ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సౌజన్యంతో శు క్రవారం గ్రామ మాజీ సర్పంచ్ కోరంబావి తిమ్మయ్య, విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో వినియోగించుకోవడానికి 50 ప్లేట్ల వితరణ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల హెడ్మాస్టర్ వెంకటయ్య,ఉపాధ్యాయులు చక్రధర్,నాగరాజు, అంగనవాడి టీచర్లు ధర్మవతమ్మ, సుమలత,గ్రామస్తులు రెడ్డప్ప,చిన్న తిమ్మప్ప,వీరేష్, కృష్ణ,గోవింద్,జయరామ్, రఘుపతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే

**జోగిపేట నవంబర్ 14(జనంసాక్షి)**

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం చిల్డ్రన్స్ డే,డయాబెటిస్ డే కార్యక్రమాలు నిర్వహించారు. అందోలు అంగన్వాడి కేంద్రంలో 20 మంది విద్యార్థులకు ఫ్రూట్ జ్యూస్, స్లేట్లు , బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం డయాబెటిస్ డే కార్యక్రమంలో భాగంగా స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో రిటైర్డ్ ఉద్యోగులు 51 మందికి షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి. రవి శేఖర్ రెడ్డి, జిల్లా డయాబెటిస్ చైర్మన్ రామకృష్ణ, క్లబ్ మాజీ అధ్యక్షులు ఆర్. ప్రదీప్ గౌడ్, జి. ఆర్. మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి జీ. సంతోష్, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ప్రేమ్ కుమార్, సభ్యులు నవీన్, రవీందర్, ప్రభాకర్ రెడ్డి, రాధాకృష్ణ గౌడ్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు**

**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్14 (జనం సాక్షి):** విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ,విద్యాశాఖ సంయుక్తం గా నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా పాల్గొని జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశ తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రు జన్మ దినంను బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రసంసా పత్రాలు అందజేశారు. జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా మహిళా,శిశు,దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి జరీనా, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, సుధాకర్ రెడ్డిలు పాల్గొన్నారు.

**తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం**



**గట్టు, నవంబర్ 14 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదేశానుసారం బాలల దినోత్సవం పురస్కరించుకొనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గట్టు జిహెచ్ఎం వి.నల్లారెడ్డి ఆధ్వర్యంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం ఘనంగా నిర్వహించారు.సమావేశమునకు ముఖ్య అతిథిగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సత్యకళ హాజరు అయ్యారు.

**బాలల హక్కుల వారోత్సవాలు**



**గద్వాల నడిగడ్డ,నవంబర్ 14 ( జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బాల భవన్‌లో శుక్రవారం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డి. సునంద బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, బాల్యం ప్రతి చిన్నారి హక్కు అని, వారు స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో ఎదగాలని అన్నారు. పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండగలరని, ఎలాంటి అఘాయిత్యాలు జరగకుండా సురక్షితమైన జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా ఆపదలో ఉన్న బాలలు కనిపిస్తే తప్పనిసరిగా 1098 లేదా 100 నంబర్‌కి కాల్ చేయాలని సూచించారు. అనంతరం చిన్నారులు తమ సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సంధ్య కిరణ్మయి,జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ సహదేవుడు, మెంబర్ ఎన్.శైలజ, డిసిపిఓలు నరసింహులు, దీప్తి,చైల్డ్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

**ఎల్టిఐ మైండ్ ట్రీ ఆధ్వర్యంలో**

**గట్టు, నవంబర్ 14 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం



పెంచికలపాడు గ్రామంలో భవిష్య భరత్ ఎల్టిఐ మైండ్ ట్రీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాలబృందం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో ఫీల్డ్ కోఆర్డినేటర్ హాలీం పాషా మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలపిల్లలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కలు నాటే కార్యక్రమానికి విద్యార్థుల, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ,ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ బట్, రమేష్, విజయ్ సింహచారి, మద్దిలేటి, జ్యోతి, నిస్సర్,నక్క తిప్పన్న, అంగన్వాడి టీచర్ ఇందిరమ్మ, సుజాత, విజయలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు తెలుగు రాముడు, జయమ్మ, పద్మ, మహాదేవి,జాములమ్మ, గోవిందమ్మ పాల్గొన్నారు.

**ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు**



**జడ్చర్ల, నవంబర్ 14 (జనంసాక్షి):** మాజీ ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని శుక్రవారం మన సేవా సమితి ఆధ్వర్యంలో 24వ వార్డు పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి హాజరైన కౌన్సిలర్ కొట్ల ప్రశాంత్ రెడ్డి, నాయకులు బాదిమి రవిశంకర్ లు చిన్నారులకు పలకలు, బలపాలు, స్వీట్లు పంచి పిల్లల్లో ఆనందం నింపారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలే దేశ భవిష్యత్తుకు పునాదులనీ వాళ్లకు మంచి విద్య, మంచి ఆరోగ్యం, అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత అని, చిన్నారులు క్రమ శిక్షణ, సేవాభావం, లక్ష్యసాధన పట్ల దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ సంధ్యారాణి, కాలనీ వాసులు, మన సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**జ్ఞాన సంఘం పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం**



**కరెస్పాండెంట్ గురుజాల్ శివరాజ్ పాటిల్**

**కృష్ణ, నవంబర్ 14 (జనం సాక్షి):** ప్రపంచ బాలల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం కృష్ణ మండల కేంద్రంలో ప్రైవేటు శ్రీ జ్ఞాన సంఘం హైస్కూల్ లో ప్రపంచ చిల్డ్రన్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ గురుజాల్ శివరాజ్ పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై పిల్లలతో సరదాగా మాట్లాడి, వారితో సమయం గడిపారు.

**చేర్యాలలో ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు**

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 14 :** భారత మాజీ ప్రధాని నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలోని నెహ్రూ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ చేర్యాల పట్టణ,మండల నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. నెహ్రూ చేసిన సేవలను కొనియాడారు. కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు పాల లక్ష్మీనారాయణ, ఆడేపు



నరేందర్, పచ్చిమడ్ల సతీష్ గౌడ్, చెవిటి లింగం,అందే నానిబాబు, బందెల మహిపాల్ రెడ్డి, అంబాల రాము గౌడ్, పోతుగంటి ప్రసాద్, చింతల మల్లేశం, పచ్చిమడ్ల వెంకటయ్య,ఎండి. ఖాజా, ఖాత శ్రీనివాస్, గుడాల శ్రీనివాస్, జిల్లా రాజేశం, బండి శ్రీనివాస్, తుమ్మలపల్లి సంతోష్, తాడెం రమేష్, నీలం వినయ్, పోతురాజు రెడ్డి, ఎండీ నాజర్, ఎండీ ఖలీం పాషా, బుట్టి బిక్షపతి, బోదాసు నాగేంద్రబాబు, బబ్బూరి దినేష్, గుడాల శ్రీనివాస్, తీగుళ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

**చేర్యాల మండల వ్యాప్తంగా బాలల దినోత్సవ వేడుకలు**



**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 14 :** చేర్యాల మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో బాలల దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలతో చాచా నెహ్రూ, వివిధ నాయకుల వేషధారణలతో అలరించారు. పిల్లల తల్లిదండ్రులతో ఆటపాటలు ఆడించారు. అనంతరం బాలల దినోత్సవ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి తండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**జీనియస్ స్కూల్ లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు**



**సదాశివపేట నవంబర్ 14(జనం సాక్షి)**

జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం సదాశివపేట పట్టణంలోని జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ డి వైద్యనాథ్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ పాల్గొని మాట్లాడారు. ఒక దేశ ప్రగతి తరగతి గదిలో నిర్మించబడుతుందని నెహ్రూ చెప్పిన మాటలను గుర్తు చేశారు. నేటి బాలలే రేపటి పౌరులంటూ విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. చిన్నారులకు మార్కుల ఆధారితంగా కాకుండా విషయ ఆధారితంగా చదవాలని సూచించారు. పాఠశాల చైర్మన్ ముద్ద నాగనాథ్, వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్, సెక్రటరీ పోల వెంకటేశం, కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రీతి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఏవో సంధ్య పాల్గొన్నారు.

**నారాయణపేట జిల్లా కేంద్రంలో విద్యార్థి ప్రతిభ వెలుగులు**

**కృష్ణ, నవంబర్ 14 (జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన జిల్లాస్థాయి విద్యా పోటీల్లో పిఎంశ్రీ కున్సి ఉన్నత పాఠశాల విద్యార్థి నల్లె ఉజ్వల్ అద్భుత ప్రతిభ కనబర్చాడు.స్పెల్ బీ పోటీలో మొదటి బహుమతి,ఇంగ్లీష్ ఫ్లూ ఎన్సి విభాగంలో మూడో బహుమతి సాధించి కున్సి పాఠశాల గర్వకారణంగా నిలిచాడు. జిల్లా స్థాయి బహుమతి ప్రదాన కార్యక్ర మంలో పాల్గొన్న ఉజ్వల్, తన బహుమతులను జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా స్వీకరించాడు. ఈ సందర్భం గా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు ఎ ఎ పి సి చైర్మన్ దీప, విద్యార్థి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు విద్యార్థి విజయంపై హర్షం వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఉపాధ్యా యుడైన ఉజ్వల్ తండ్రి నల్లే



శివరాజ్ ప్రభుత్వ పాఠశాలపై పూర్తి నమ్మకంతో ఇతర ఉపాధ్యాయులకు ఆదర్శంగా ఉంటూ తన కుమారుడిని ఉన్నత పాఠశాలలో కూడా ప్రభుత్వ పాఠశాలకే చేర్పించారు.ఇప్పుడు ఆ విద్యార్థి జిల్లాస్థాయి పోటీల్లో విజయం సాధించడం ద్వారా, తల్లి దండ్రులు ఉంచిన ఆ నమ్మకాన్ని నిలబెట్టినట్టుగా నిలిచాడు.ఉజ్వల్ కృషి, పట్టుదల ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పాఠశాల సిబ్బంది అభిప్రాయపడ్డారు.

**బాల్య వివాహాలు మంచిది కాదు : డాక్టర్ విరోజ**



**నారాయణపేట నవంబర్ 14(జనం సాక్షి):** బాల్య వివాహాలు చేయడం మంచిది కాదని చిన్నజట్రం పి ఎచ్ సి డాక్టర్ విరోజా అన్నారు.శుక్రవారం నారాయణపేట మండలం బోయిన్ పల్లి లో బాల్య వివాహాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చేస్తే అమ్మాయిల ఆరోగ్యం దెబ్బతింటుందని భవిష్యత్తు నాశనం అవుతుందనీ అన్నారు.పెళ్ళీడు 18 ఏళ్ల వయస్సు వచ్చే వరకు పెళ్ళిళ్ళు చేయరాదని సూచించారు.బాల్య వివాహాలు నేరమామని అన్నారు. అలా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి జావిడ్, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





